




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గుంటూరు పల్నాడు

ఆదివారం 18 జనవరి 2026 - పేజీలు 10




## ఘనంగా ముగిసిన సంక్రాంతి వేడుకలు

### భక్తులకు ఆశీస్సులు అందించిన శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి

తెనాలి, మేజర్ న్యూస్: మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, ఉత్తరాధికారి శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ సంయుక్తంగా తెనాలి పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్న సంక్రాంతి వేడుకలు శనివారం ముగిసాయి. 2015 సంవత్సరాలలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి తమ భక్త బృందం తో కలసి కోటి హనుమాన్ చాలీసా పారాయణం మహా యజ్ఞం లక్ష 46 వేల పైచిలుకు భక్తులతో ఏక కాలంలో పారాయణం చేసి తెనాలి ప్రాంత ప్రజలకు హనుమంతుని అనుగ్రహం, సీతారామలక్ష్మణుల ఆశీస్సులను అందించిన ప్రపంచానికి 2 లో

## కొమ్మాలపాటి... భవితవ్యం ఏమిటి






- అధిష్టానం ఇచ్చిన హామీ నెరవేర్చాలి
- వివాదరహితుడైన శ్రీధర్‌కు న్యాయం జరగాలి
- కార్యకర్తలకు భరోసా కల్పించాలి
- ఎమ్మెల్సీ అవకాశం వచ్చేలోగా శ్రీధర్‌కు రాష్ట్ర స్థాయి పదవి ఇవ్వాలని శ్రేణుల ఆకాంక్ష

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీకీ కంచుకోటలా ఉన్న పెదకూరపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడించిన నాయకుడాయన. వరుసగా రెండుసార్లు గెలిచి, అభివృద్ధిని సరికొత్త పథంలో నడిపిన వివాద రహితుడాయన. 2019 2 లో

> కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఏడాది మార్చిలో ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో శ్రీధర్ పేరు పరిశీలనకు వచ్చినా.. అవకాశం రాలేదు. తిరిగి 2027 లో రాష్ట్రంలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయ్యే అవకాశం ఉంది. అప్పటివరకు వేచి ఉండాల్సిన పరిస్థితి. గత ఏడాదిలో ఎమ్మెల్సీ పదవి, ఈ ఏడాది రెండో మారు అధ్యక్ష పదవి చేజారిపోవడంతో కొమ్మాలపాటి భవిష్యత్తుపై ఆశలు సన్నగిల్లుతున్నాయని ఆయన వర్గం ఆవేదన చెందుతున్నారు.

### 23న శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం

## ట్రస్టుబోర్డు సభ్యుల ప్రమాణస్వీకారం



మంగళగిరి, మేజర్ న్యూస్: శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు కు నియమితులైన 12మంది సభ్యులు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు శుక్రవారం ఉండవల్లిలోని నివాసంలో ట్రస్టు బోర్డు సభ్యులు మంత్రి లోకేష్ ను కలిసి తమకు స్వామివారి సేవలో పాలుపంచుకునేందుకు అవకాశం 2 లో



## తెదేపా జెండా ఆవిష్కరించిన శాసనసభ్యులు కన్నా, ఎంపీ లావు

2 లో

## గుంటూరు సమగ్రాభివృద్ధికి అందరి సహకారం తీసుకుంటాం

### కలెక్టర్ ఎస్పీలను కలిసిన నూతన కమిషనర్

2 లో



## శివాలయంలో చోళంగి అమావాస్యకు ప్రత్యేక ఏర్పాట్లు



పెదకాకాని మేజర్ న్యూస్: చోళంగి అమావాస్య ఆదివారం సందర్భముగా శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో రాహుకేతు గ్రహా పూజలు భక్తులు జరిపించుకొనుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి జి.వి.డి.ఎన్. లీలా కుమార్ తెలిపారు. భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకొని రాహుకేతు పూజ మండపము వద్ద ప్రత్యేక షామియానాలు, క్యూలైనులు, త్రాగునీరు తదితరములు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉపకమీషనరు తెలిపారు. ఆదివారము తెల్లవారుజామున గం.4-00 నుండి సాయంత్రం గం.4-30 రాహుకేతు పూజ టిక్కెట్లు ఆలయ ప్రధాన కౌంటరు నుందు అందుబాటులో ఉండునని మిగతా 2 లో..

# కొమ్మాలపాటి.. భవితవ్యం ఏమిటి?



మొదటి పేజీ తరువాయి

ఎన్నికల్లో అధిష్టానం నియోజవర్గంలో కొత్తతరానికి అవకాశం ఇస్తున్నామని..భాష్యం ప్రవీణ్ ను పంపిస్తే, మారు మాట్లాడకుండా... సీటును అప్పగించిన త్యాగశీలి ఆయన. నియోజవర్గమంతా తిరిగి ప్రవీణ్‌ను గెలిపించిన పార్టీ విధేయుడాయన. పార్టీ జిల్లా అధ్యక్షులుగా అవకాశం ఇస్తే క్లీన్ స్వీప్ చేసి పలనాడు జిల్లాను అధిష్టానానికి కానుకగా ఇచ్చిన విజయ సాధకుడు ఆయన. రెండోసారి అధ్యక్ష పదవి తృటిలో చేజారినా.. ఎక్కడా అసంతృప్తిని వ్యక్తపరచకుండా, నిబద్ధతతో అధిష్టానం పైనే భారం వేసిన కొమ్మాలపాటి శ్రీధర్ భవితవ్యం పై శ్రేణులు అంతర్మధనంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### చేజారిన రెండోసారి అధ్యక్ష పదవి..

పెడకూరపాడు నియోజకవర్గం లో కాంగ్రెస్ కంచుకోటను బద్దలు కొట్టి 2009 నుంచి 19 వరకు రెండుసార్లు గెలిచి శాసనసభ్యులుగా కొమ్మాలపాటి శ్రీధర్ పనిచేశారు. 2019లో కొన్ని సమీకరణాల నేపథ్యంలో భాష్యం ప్రవీణ్ కు అధిష్టానం అవకాశం ఇచ్చింది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో కొమ్మాలపాటికి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తానని హామీ ఇచ్చారు. గత ఏడాది మార్చిలో ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయినా కొమ్మాలపాటికీ అవకాశం ఇవ్వలేకపోయారు.ఇటీవల అధ్యక్ష పదవి రెండోసారి కొమ్మాలపాటికేనని ప్రచారం జరిగినా, చివరి నిమిషంలో చేజారిపోయింది. శ్రీధర్ ను కాదని పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతి మండల నేతకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వటంతో జిల్లా శాసనసభ్యులు, శ్రేణుల తో పాటు కొమ్మలపాటి వర్గం సైతం ఊహించని షాక్ గురయ్యారు. ఈ పరిణామం పుండు మీద కారం చల్లినట్టు అయిందని ఆయన అనుచరులు చర్చించుకుంటున్నారు.

### అధిష్టాన హామీ అమలయ్యేనా..?



పదవులు ప్రకటించడంలో సర్వేలు, సామాజిక సమీకరణలతో బేరీజు వేసుకునే చంద్రబాబు నాయుడు 2027కైనా న్యాయం చేస్తాడో లేదో అని శ్రేణులు, కొమ్మాలపాటి అంతర్మధనం చెందుతున్నారు. ఎమ్మెల్సీగా అవకాశం వచ్చేవరకు కొమ్మాలపాటి త్యాగాన్ని, విధేయతను, సమర్థతను గుర్తించి రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని, 2027 లో తప్పనిసరిగా ఎమ్మెల్సీ గా అవకాశము ఇవ్వాలని ఆయన అనుచరులు,తెదేపా శ్రేణులు బలంగా కోరుతున్నాయి.

# శివాలయంలో చోళంగి అమావాస్య కు ప్రత్యేక ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

అన్లైన్ ద్వారా టిక్కెట్ ముందస్తుగా పొందవచ్చునని ఆలయ ఉపకమీషనరు తెలిపారు. రాహుకేతు గ్రహ పూజలు విశిష్టతను ఆలయ స్థానాచార్యులు పొత్తూరు సాంబశివరావు తెలుపుచూ జన్మ నక్షత్రము నందు కాలసర్ప దోషములుండుట, రాహుకేతు గ్రహథలు, అంతర్ధశలు నీచస్థితిలో ఉన్నప్పుడు ఎంతకు వివాహము కాకుండుట, కుటుంబ సభ్యుల మధ్య వివాదములు, సంతానం, వ్యవసాయ ఫలసాయం లేకుండుట, వ్యాపార అభివృద్ధి చెందకుండుట, తీర్చలేని ఋణబాధలు, అనారోగ్య సమస్యలు, జీవిత భాగస్వామితో సమస్యలు తదితరములు ఉండునని తెలిపారు. రాహుకేతు గ్రహములకు పూజలు జరిపించుకున్న యెడల గ్రహ దోషాల నుండి విముక్తి పొంది తగిన ప్రతిఫలం పొందగలరని ఆలయ స్థానాచార్యులు తెలిపారు. చోళంగి అమావాస్య ఆదివారముతో కలిసి వచ్చినందున రాహుకేతు గ్రహ పూజలకు విశేషమైన రోజు అగుటచే భక్తులు దేవస్థానమునకు విచ్చేసి రాహుకేతు గ్రహ పూజలు జరిపించుకొని వారి వారి సమస్యల నుండి విముక్తి పొందవలసినదిగా ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణా ధికారి జి.వి.డి.ఎన్. లీలా కుమార్ తెలిపారు.

# ఘనంగా ముగిసిన సంక్రాంతి వేడుకలు

మొదటి పేజీ తరువాయి

తెనాలి పట్టణం ప్రత్యేక గుర్తింపు లభించేలా గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పిన పరంపరను కొనసాగిస్తూ కార్యసిద్ధి హనుమాన్ ఆలయాన్ని నిర్మించ తలపెట్టారు. సంక్రాంతి పండుగ రోజున కార్యసిద్ధి హనుమాన్ ఆలయానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. 28 అడుగుల ఎత్తైన ఆంజనేయ స్వామి పూర్తిగా రాతి శిలలతో అత్యంత సుందరమైన విగ్రహాన్ని రూపొందించి ఈ ఆలయాన్ని నిర్మించినట్లు శ్రీ స్వామీజీ తెలిపారు. ఈ ఆలయాన్ని రామ తారక మంత్రం ప్రతి రాయి మీద చెక్కిన ఆలయం నిర్మాణం జరుగుతుందని ఈ ఆలయ నిర్మాణంలో తెనాలి పట్టణం లోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్వామీజీ పిలుపునిచ్చారు. ఈ కార్యసిద్ధి స్వామి వారికి స్వచ్ఛందంగా సేవలను తెనాలి ప్రజలు పాల్గొని ఆంజనేయ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని స్వామీజీ వారు కోరారు. కార్యసిద్ధి అన్న పేరు లోనే అర్థముందని ఈ స్వామి వారిని దర్శించి సేవ చేసుకునే భక్తులకు వారి కార్యాలు అటంకం లేకుండా నిర్విఘ్నంగా సాగి విజయాలు పొందుతారని స్వామీజీ తెలిపారు. కార్యసిద్ధి హనుమాన్ ఆలయానికి 9 ప్రదక్షిణలు చేసి భక్తుతో కోరిన కోర్కెలను తీర్చి స్వామిగా ఈ ప్రాంతంలో ఈ ఆలయం విరాజిల్లుతుందని స్వామీజీ వారు పేర్కొన్నారు. తెనాలి కార్యసిద్ధి హనుమాన్ స్వామి పిల్లలకు చక్కని విద్య బుద్ధులు, విజయాలు , ధైర్యం ప్రసాదించే స్వామి గా ప్రసిద్ధి చెందుతారని స్వామీజీ తెలిపారు. కార్యక్రమంలో ప్రతి రోజు ఉదయం లక్ష్మీ గణపతి హెూమం, లలితా సహస్ర నామ పారాయణం, నిరంతరం హనుమాన్ చాలీసా పారాయణం చేసి సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచనాలు రామ తారక మంత్రం జపిస్తూ సాగి చివరి రోజు ముగింపుగా చండీ హెూమం నిర్వహించి మహ పూర్ణహూతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మరియు వేదపండితులు ఆచరించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు. ఒక సంవత్సరం కాలంలో దత్త పీఠం తెనాలి శాఖ మరియు కమిటీ సభ్యులు మరియు తెనాలి ప్రజలు కలసి పెదరావూరు నందు అత్యంత ప్రసిద్ధి చెందిన కార్యసిద్ధి హనుమాన్ ఆలయ నిర్మాణం పూర్తి చేసి కుంభాభిషేకం నిర్వహించనున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.

# గుంటూరు సమగ్రాభివృద్ధికి అందరి సహకారం తీసుకుంటాం



మొదటి పేజీ తరువాయి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరాన్ని అన్ని రంగాల్లో సమగ్రమైన అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి ఒక్కరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటామని గుంటూరు నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా కె.మయూర్ అశోక్ పేర్కొన్నారు. శనివారం బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ ఏ.తామీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందల్ మర్యాదపూర్వంగా కలిసి, నగర అభివృద్ధి, సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. తొలుత కమిషనర్ చాంబర్ లో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు, అధికారులు, సిబ్బంది, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు, సీనియర్ సిటిజన్స్, ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ విభాగాధిపతుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం చివరికి వస్తున్నందున పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సోమవారం నుండి ప్రతి విభాగం సమగ్ర సమీక్ష చేస్తామని, అందుకు తగిన విధంగా సమాచారం సిద్దం చేయాలన్నారు.

# సమిష్టి కృషితోనే అభివృద్ధి

### కమిషనర్ కలిసి స్వాగతం పలికిన నగర మేయర్ నాని

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమని, ఐఏఎస్ హెూదాలో ఉన్న కమిషనర్ అందర్నీ కలుపుకుపోతూ నగర అభివృద్ధిని సాధించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. జిఎంసి నూతన కమిషనర్ గా శనివారం భాధ్యతలు తీసుకున్న కె. మయూర్ అశోక్ ని కమిషనర్ ఛాంబర్ లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) కలిసి శాలువా కప్పి, మొక్కని అందించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ లు నగర అభివృద్ధిపై పలు అంశాలపై చర్చించారు.



# తెదేపా జెండా ఆవిష్కరించిన శాసనసభ్యులు కన్నా, ఎంపీ లావు

మొదటి పేజీ తరువాయి

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి కొన్ని గ్రామాలు బలమైన అండగా ఉన్నాయని, వాటి నుంచి నాయకులు తగినస్ఫూర్తిని పొందాలని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ముప్పాళ్ళ మండల పరిధిలోని తురకపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందన్నారు. ముందుగా ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. నాయకులను స్థానికులు ఘనంగా ఆహ్వానించారు.

### పునీత ఆందోని దేవాలయ వేడుకల్లో పాల్గొన్న నేతలు

గ్రామంలోని 120 ఏళ్ల పైబడిన చరిత్ర కలిగిన పునీత అంతోని దేవాలయ వార్షికోత్సవ ప్రత్యేక ప్రార్థనలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చర్చి ఫాదర్ లు ప్రత్యేక ఆశీర్వాదం వారికి అందించారు. గ్రామంలో ఘనంగా పేరు ఊరేగింపు జరిగింది దివ్యబలి పూజలు నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.దేశ విదేశాల నుంచి గ్రామస్తులు వేడుకలకు చేరుకున్నారు. కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ మల్లవరపు చంద్రశేఖర ప్రతాప్, స్థానిక నాయకులు,, కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు



### 23న శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం

# ట్రస్టుబోర్డు సభ్యుల ప్రమాణస్వీకారం

మొదటి పేజీ తరువాయి

కల్పించినందుకుగానూ ధన్యవాదాలు తెలిపారు. మంత్రి లోకేష్ ను కలిసినవారిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యులు మల్లాది వేదావతి, బళ్ళ ఉమామహేశ్వరరావు, తులిమిల్లి రామకృష్ణ, భీమవరపు శేషిరెడ్డి, మాజేటి కృష్ణకుమారి, మేకల మోహనరావు, పేరం లీలావతి, కె.పూర్ణచంద్రరావు, గుర్రపుశాల శ్రీలక్ష్మి, సీహెచ్ వీర వెంకట సత్యనారాయణ, దామర్ల నాగలక్ష్మి, రుద్ర త్రిశూల వున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్.. మంగళాద్రి దివ్యక్షేత్రాన్ని ఇంతకుముందెన్నడూ లేనిరీతిలో ఆధ్యాత్మికంగానూ, పర్యాటకంగానూ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కార్యచరణ తుదిదశలోవుందని, ట్రస్టు బోర్డు సభ్యులుగా స్వామివారికి విశేషరీతిలో సేవలందించాలని ఆకాంక్షించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుల ప్రమాణస్వీకారం జనవరి 23న చేయనున్నట్టు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి.. ఆ కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ట్రస్టుబోర్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# బైబిల్ మిషన్ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు





**పెదకాకాని మేజర్ న్యూస్:** దైవజనులు ఫాదర్. ఎం. దేవదాస్ అయ్యగారికి దేవుడు బయలుపరిచిన బైబిల్ మిషన్ 88వ మహోత్సవములకు భారీ ఏర్పాట్లు చేసినట్లు బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రేవరెండ్ జె. శామ్యూల్ కిరణ్ తెలిపారు. భక్తులకు సకల సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చతిస్గడ్, కేరళ, బీహార్, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు మరియు సింగపూర్ మలేషియా, అమెరికా, దుబాయ్ వంటి తదితర దేశాల నుండి భక్తులు, దేవుని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట బైబిల్ మిషన్ ప్రాంగణంలో సువిశాల పందిరిలో ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ మధ్యాహ్నం వరకు మహోత్సవములు జరుగుతాయి. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు తిరిగి సాయంత్రం 6:00 నుండి రాత్రి 10 గంటల వరకు దైవ వర్తమానములు అందిస్తారు.

దైవజనులు ఫాదర్ ఎం. దేవదాస్ అయ్యగారు జీవించి ఉన్న కాలంలో ప్రతి ఏడాది జనవరి 13, 14 తేదీలలో గుంటూరు బేతేలు గృహ ఆవరణలో సభలు జరిగేవి. 1961 వ సంవత్సరం నుండి కన్నా వారి తోటలోని క్రీస్తు దేవాలయ ఆవరణలో సభలు జరిగేవి. పెరుగుతున్న అసంఖ్యాక భక్తుల రద్దీతో గుంటూరు పరిధిలో పలు ప్రాంతంలో మహోత్సవములు నిర్వహించేవారు.

## దాదాపు 1995 సంవత్సరం నుండి

దాదాపు 1995 సంవత్సరం నుండి నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాల ప్రాంగణంలో దేవునికి మహిమ కరముగా, ప్రజలందరికీ క్షేమకరముగా మహోత్సవములు నిరంతరాయంగా... విజయవంతముగా కొనసాగుతున్నాయి. బైబిల్ మిషన్ అధ్యక్షులు, పెద్ద కాకాని స్వస్థిశాల నిర్వాహకులు రెవరెండ్. జె. శామ్యూల్ కిరణ్ 26 సంవత్సరాలు గా బైబిల్ మిషన్ మహోత్సవాలను ఆదర్శనీయంగా నిర్వహిస్తున్నారు. క్రైస్తవ భక్తుల్లో ఆధ్యాత్మికత పెంచేందుకు ఆయన విలువైన సేవలు అందిస్తున్నారు. బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె . శామ్యూల్ కిరణ్ , వైస్ ప్రెసిడెంట్ రేవరెండ్ పి. జాన్ దేవదాసు , సెక్రటరీ రేవరెండ్ కె. ప్రశాంత్ కుమార్ , జాయింట్ సెక్రటరీలు రేవరెండ్ డి. సుధాకర్ ,రేవరెండ్ జె. ఆగమన రావు , రేవరెండ్ ఎం. రవి మరియు గవర్నింగ్ బాడీ సభ్యులు సారధ్యంలో వివిధ కమిటీల కృషితో ఈ ఏడాది ఆధ్యాత్మిక క్రైస్తవ ఉత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. భక్తులు అందించే విరాళాలు, ధాన్యం, బియ్యం, వంట సరుకులు, కూరగాయలు తోనే మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యూల్ కిరణ్ వెల్లడించారు. ఎటువంటి విదేశీ సహాయం లేకుండా కేవలం భక్తుల సహాయ, సహకారాలతోనే మహోత్సవాలలో ఏర్పాట్లు గావించినట్లు చెప్పారు. మహోత్సవాలలో పాల్గొనే భక్తులను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి ఇబ్బందులకు చోటు లేకుండా సకల సదుపాయాలు కల్పించారు. నిత్య అన్న సంతర్పణంతో పాటు మంచినీటి సౌకర్యం, సాధారణ అవసరాలకు వినియోగించడానికి నీరుని ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్యం లో భాగంగా రోజువారి అవసరతలను తీర్చుకునేందుకు ప్రత్యేకంగా సదుపాయాలు అందుబాటులో ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భక్తులు నిత్యం ప్రార్థిస్తున్నారు మరియు పూర్తిస్థాయిలో పోలీస్ అధికారుల పర్యవేక్షణతో పాటు ప్రవేట్ సెక్యూరిటీ సిబ్బంది, వాలంటరీలు కూడా భద్రత విధులు నిర్వహిస్తున్నారు. ప్రధాన కూడలి, సభ వేదికపై సీసీ కెమెరాల ఏర్పాటు జరిగింది. సీసీ కెమెరాలు ఫుటేజ్ ని పరిశీలించేందుకు ప్రత్యేకంగా కొంతమంది వాలంటీర్లను ఏర్పాటు చేశారు. జిల్లా పరిపాలన యంత్రాంగం పర్యవేక్షణలో ఆర్టీసీ, రైల్వే శాఖలవారు ప్రత్యేక రవాణా సదుపాయాలను కల్పించారు. వైద్యశాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ వారు ఏర్పాట్లు చేపట్టారు. ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణకు ఏర్పాటు చేపట్టారు. ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకునేందుకు అన్ని శాఖలకు ప్రత్యేకంగా కమిటీలను నియమించారు.

# సాగునీటి కోసం రైతుల రాస్తారోకో

- గోళ్ళపాడు ఫ్యాక్టరీ వద్ద రహదారిపై రైతుల ధర్నా - మొక్కజొన్న, రబీ వరికి నీటిని విడుదల చేయాలని డిమాండ్





**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** కంకి దశలో ఉన్న మొక్కజొన్నకు, ముమ్మరంగా ప్రారంభమైన రబి వరి పంటకు సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని ముప్పాళ్ళ, గోళ్ళపాడు,, కుందురు వారి పాలెం, ములకలూరు తదితర గ్రామాల రైతులు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. శనివారం నరసరావుపేట –సత్తెనపల్లి మార్గంలో గోళ్లపాడు గ్రామ శివారులో ఔషధ ఫ్యాక్టరీ వద్ద ఆందోళన నిర్వహించారు. కాపాడాలి కాపాడాలి మొక్కజొన్న పంటను కాపాడాలి, సాగునీటి విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. మొక్కజొన్న మొక్కలను తీసుకువచ్చి ప్రదర్శించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ప్రస్తుతం మొక్కజొన్న, వరి పంటలకు సాగనీరు లేకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, ప్రభుత్వ స్పందించి ఆరుతడి కైనా నీటిని విడుదల చేయాలని వారు కోరారు. ఈ ఆందోళనతో రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ అంశమై నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ అరవింద బాబును, సత్తెనపల్లి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కెనాల్స్ డివిజన్ డి ఈ మురళీధర్ ను కలిసి రైతుల పరిస్థితిని వివరించారు. సాగునీటి అవసరతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా సాగునీటి శాఖ అధికారులు నాగార్జునసాగర్ డ్యాములో ఉన్న నీటి లభ్యతను తెలిపారు. ప్రభుత్వం నీటిని విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని వారబంధి నిర్వహిస్తారని రైతులు గొడవలు లేకుండా నీటిని వినియోగించుకోవాలని సూచించినట్టు తెలిసింది. ఈ కార్యక్రమంలో నాయకులు బొక్కిసం నాగమల్లేశ్వరరావు, శివ నాగ కోటేశ్వరరావు, భద్రం, చిన్న రైతులు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు. ముప్పాళ్ళ ఎస్ ఐ పి అనిల్ కుమార్.. బందోబస్తు నిర్వహించి, ధర్నా అనంతరం ట్రాఫిక్కును నియంత్రించారు.

# ఉచిత ప్రయాణంతో రద్దీగా మారిన బస్సులు

## ప్రయాణీకుల ఇక్కట్లు



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ కు సొంతూళ్ళ కు వచ్చిన ప్రజల తిరుగు ప్రయాణాలతో ఆర్టీసీ బస్సులు కిక్కిరిసి పోతున్నాయి అసలే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కావడం తో బస్సుల్లో పూర్తి స్థాయి లో రద్దీ పెరిగిందని పలువురు పురుషులు చెబుతున్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభించిన నాటి నుండే ఆర్టీసీ బస్సుల్లో మహిళ ప్రయాణీకుల శాతం గణనీయంగా పెరగడంతో గుంటూరు –మాచర్ల మార్గం లో ప్రతి పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సు ల్లో పరిమితికి మించి ప్రయాణీకులతో సర్వీస్ లు నడుస్తుండగా, సంక్రాంతి పండుగ తో ఆ రద్దీ మరింత ఎక్కువైందని ఆర్టీసీ సిబ్బంది తో పాటు పురుష ప్రయాణీకులు అభిప్రాయ పడుతున్నారు.పండుగ అనంతరం ప్రజలు తాము నివసించే పట్టణాలకు తిరుగు ప్రయాణాలతో శనివారం పల్నాడు జిల్లా దాచేపల్లి లో రద్దీ గా ఉన్న బస్సు లో డోర్ వద్ద ప్రయాణం ప్రయాణీకుల ఇబ్బందులకు సాక్ష్యం గా నిలిచింది.ఉచిత బస్సు పథకం అమలు నాటి నుండి బస్సు ల్లో విపరీతమైన రద్దీ తో కొన్ని స్టాప్ ల్లో బస్సులు అపలేని పరిస్థితి ఏర్పడిందని దానికి కూడా మిమ్మల్నే నిందిస్తున్నారని ఒక ఆర్టీసీ బస్సు డ్రైవర్ తన ఆవేదన వ్యక్తం చేయటం గమనార్హం.

# వినియోగదారులు ప్రజాభిప్రాయ సేకరణకు నమోదు చేసుకోండి

**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యుత్ నియంత్రణ మండలి వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయం సేకరణ కార్యక్రమం తెనాలిలోని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఈఈ అక్కల సత్యనారాయణ తెలిపారు. ఈ నెల 20 న తిరుపతిలోని ఏపీసీపీడీసీఎల్ ప్రధాన కార్యాలయం, 22, 33 తేదీల్లో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం, 27 న కర్నూల్ లోని విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయాల్లో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఆయా తేదీల్లో స్థానిక విద్యుత్ ఎగ్జిక్యూటివ్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ అభిప్రాయాలను తెలియజేయదలచిన వినియోగదారులు www.aperc.gov.in వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న వారికి సమయానుకూలతను బట్టి సమయం కేటాయించనున్నట్లు చెప్పారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రభోజ విజయనగర సామ్రాజ్య స్సులు శ్రీకృష్ణదేవరాయలు 556 వ జయంతిని వేడుకలను శనివారం రాదా రంగా మిత్ర మండలి నరసరావుపేట నియోజకవర్గ శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనతరం శ్రీకృష్ణదేవ రాయల విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు తెలుగు జాతి గర్వకారణమని, ఆయన పాలన కాలం తెలుగు చరిత్రలో స్వర్ణయుగంగా నిలిచిం దని పేర్కొన్నారు. విజయనగర సామ్రాజ్యాన్ని శక్తివంతంగా నిర్మించడమే కాకుండా, తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన మహారాజు శ్రీకృష్ణదేవరాయలని ఎమ్మెల్యే కొనియాడారు. అష్టదిగ్గజాలతో పాటు అనేక మంది కవులను ప్రోత్సహిస్తూ సాహిత్యానికి విశేష ఆదరణ కల్పించారని తెలిపారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించ డంలో ఆయన చూపిన దూరదృష్టి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు కేవలం ఒక వీరయోధుడే కాకుండా, ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా భావించిన పాలకుడని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు, రాయల శ్రీనివాసరావు, యతిరాజు రామ్మోహన్, మంచాల తిరుపతిరావు, దామా శ్రీనివాసరావు, కిష్టం శెట్టి గోవిందరావు, వెలిదండి శివ, జూపల్లి రామకోటేశ్వరరావు, ఎర్రం శెట్టి నరహరి, ధమలం కొండలు, తిరుమల శెట్టి శ్రీనివాసరావు, ఆళ్ల శ్రీనివాసరావు. మోదుగుల సుబ్బారావు, ముప్పాల నరసింహారావు, పిన్నబోయిన రామయ్య, మహిపతి శ్రీనివాసరావు, మోదుగుల శివ, కోదండరామయ్య, దొడ్డబాబు, కోసూరి శ్రీను, చింతా మాధవరావు, జగన్నాదం, టీవీ9 ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వికాస్ కాలేజీ 30వ వార్షికోత్సవం

## అధిక మార్కులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని శ్రీ వికాస్ జూనియర్ కళాశాల 30వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.కళాశాల 30వ వార్షికోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ అంబటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభలో పల్నాడు లోని వివిధ విద్యా సంస్థలకు చెందిన డైరెక్టర్లు, కరస్పాండెంట్ లు పాల్గొన్నారు.ఒక చిన్న పట్టణం లో 30 ఏళ్ల పాటు జూనియర్ కళాశాల నిర్వహించడం సాధారణ విషయం కాదని, దానికి ఎంతో పట్టుదల, ఓర్పు, కష్టపడే తత్వం ఉండాలని అవన్నీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు లో ఉండటం వలనే సాధ్యమైందని ముఖ్య అతిథిగా హాజరైన మాచర్ల న్యూటన్స్ గ్రూప్ ఆఫ్ ఇన్ స్టిట్యూట్స్ ఛైర్మన్ జొన్నలగడ్డ శ్రీనివాసరెడ్డి కొనియాడారు.దాచేపల్లి లో శ్రీ వికాస్ జూనియర్ కళాశాల అంటే క్రమశిక్షణ కు మారుపేరని చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రుల నోటి నుండి వినడం జరిగిందని, ఖచ్చితంగా ఆ కళాశాల లో ఏదో కార్యక్రమానికి వెళ్ళాలని అనుకున్నానని, వార్షికోత్సవ సభకు శ్రీనివాసరావు నుండి ఆహ్వానం అందిందని,ఈ రోజు ఈ వార్షికోత్సవ సభలో ప్రత్యక్షంగా చూస్తున్నానని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొల్లి బ్రహ్మయ్య ఈ సందర్భంగా శ్రీనివాసరావు ని అభినందించారు.ఈ సందర్భంగా కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన సుమారు 150 మంది విద్యార్థుల తల్లిదండ్రులను



దుశ్శాలువ తో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అతిథులు ఘనంగా సన్మానించారు.సభ అనంతరం విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులను అలరించాయి.పండుగ వాతావరణంలో వార్షికోత్సవ వేడుకలు జరగటం ఆనందం గా ఉందని పలువురు తల్లిదండ్రులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో లయోల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి,నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ ఎపీ ఛైర్మన్ అంబటి నవకుమార్, స్థానిక వైద్యులు క్రాంతి కుమార్, జానీ భాషా, కళాశాల అధ్యాపకులు మూర్తి, భాషా, శ్రీలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కెఎల్‌యులో ప్రారంభమయిన అఖిల భారత అంతర్-విశ్వవిద్యాలయాల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**మంగళగిరి, మేజర్ న్యూస్:** తాడేపల్లి మండలం వడ్డేశ్వరం కె.ఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో శనివారం అఖిల భారత అంతర్-విశ్వవిద్యాలయాల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైనట్లు కెఎల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి. పార్థసారథి వర్మ శనివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ ఎస్.సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, అలాగే జాతీయ స్థాయి ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించడానికి ఈ టోర్నమెంట్ ఒక గొప్ప వేదికగా నిలవనుందని తెలిపారు. ప్రతిభావంతులైన బ్యాడ్మింటన్ క్రీడాకారులు తమ విశ్వవిద్యాలయాలను ప్రాతినిధ్యం వహిస్తూ పోటీల్లో పాల్గొనడం విశేషమని పేర్కొన్నారు. ఈ కూటమి ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్న శాప్ చైర్మన్, దేశంలోనే తొలిసారిగా వ్రాత పరీక్ష లేకుండా, హారిజాంటల్ రిజర్వేషన్ విధానం ప్రకారం నిర్వహించిన మెగా స్పోర్ట్స్ డీఎస్సీ ద్వారా 421 మంది అర్హత కలిగిన క్రీడాకారులకు ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. అలాగే అమరావతిలో అన్నీ క్రీడలను ఒకే చోట నిర్వహించేందుకు ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేయడమే ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యమన్నారు. ఈ టోర్నమెంట్‌లో దేశవ్యాప్తంగా ఉన్న నాలుగు జోన్లలో విజేతలయిన జట్టులు ఒక్కో జోన్ కు నాలుగు జట్టులు చొప్పున మొత్తం 16 జట్టులు 16 విశ్వవిద్యాలయాల నుండి బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు. కెఎల్ విశ్వవిద్యాలయానికి చెందిన అంతర్జాతీయ స్థాయి ఇండోర్ స్టేడియంలో ఈ మ్యాచ్‌లు శనివారం నుండి మూడు రోజుల పాటు జరుగుతున్నాయి, అన్ని సౌకర్యాలు కల్పించినట్లు కెఎల్ క్రీడల డైరెక్టర్ , సౌత్ జోన్ బ్యాడ్మింటన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె.హరికిషోర్ తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు అన్నిరకాల వసతి, భోజనం, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. అఖిల భారత అంతర్-విశ్వవిద్యాలయాల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ జనవరి 17, 18, 19 తేదీలలో కె.ఎల్ డీమ్డ్-టు-బి-యూనివర్సిటీ ప్రాంగణంలో కె.ఎల్ డీమ్డ్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ జి. పార్థసారథి వర్మ, క్రీడల డైరెక్టర్ కె. హరికిషోర్, ఇతర అధికారులు ఈ సందర్భంగా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించడం ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశ్యమని వారు తెలిపారు. తొలి రోజు 16 జట్టులు ఆడిన తరువాత కెఐఐటి యూనివర్శిటీ ఒడిశా పైన బెంగళూరుకు చెందిన జైన్ యూనివర్శిటీ విజయం సాదించగా, దీన్ ధయాళ్ ఉపాధ్యాయ యూనివర్శిటీ పైన యూనివర్శిటీ ఆఫ్ కాళికట్ విజయం సాదించింది. వీటితో పాటు మరో 6 జట్టులు విజేతలుగా నిలిచాయి. ఆదివారం నాడు 8 జట్టులు తలపడనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలిండియా యూనివర్శిటీల పరిశీలకులు డాక్టర్ కిరణ్, వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో విసిలు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కె.ఆర్.ఎస్.ప్రసాద్, క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్, వ్యాయమ అద్యాపకులు పాల్గొన్నారు.

# అలరించిన వేంకటేశ్వరస్వామి గానామృతం



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ రావు పేట లోనీ ప్రియా థియేటర్ ఎదురు గల కోట బద్రీనాథ్ గుప్తా స్థలం నందు ఏడుకొండలస్వామికి ఏడు శనివారములు శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృత కార్యక్రమం ఐదవ పర్యాయం అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. తొలుత స్వామివారికి విశేష పూజాది కార్యక్రమాలను గ్రంధి ఆనంద్ కుమార్, జీవని దంపతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తన బృందం అధ్యక్షరాలు మూర్తి అనురాధ నేతృతంలో బృంద సభ్యులు, మహిళా భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్టు సాంస్కృతిక విభాగశీ అధ్యక్షులు, స్వరలయ వేదిక వ్యవస్థాపకులు లక్కరాజు సాయి మాట్లాడుతూ ట్రస్ట్ నిర్వాహకులు కిరణ్ కుమార్ ససంకల్పంతో చేపట్టిన కార్యక్రమానికి అందరూ సహకరించాలన్నారు. ట్రస్టు నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం రూప కల్పన త్వరగతిన చేపట్టాలని ఆకాంక్షించారు. ట్రస్టు చేపట్టే కార్యక్రమాలకు శక్తి వంచన లేకుండా తాను తోడ్పడతానని పేర్కొన్నారు.ట్రస్టు నిర్వాహకులు ఆర్ వి కిరణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతం కార్యక్రమం ఏడు శనివారాలు పాటు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏడు పర్యాయాల పాటు నిర్వహించే గానామృతం ఐదో పర్యాయం కొనసాగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ట్రస్టు ఆధ్వర్యంలో సుందర మనోహరంగా నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం నిర్మించనున్నట్లు తెలిపారు. దివ్య క్షేత్రం నిర్మాణానికి భక్తుల నుండి భూ దాన విరాళం సేకరించడం జరుగుతుందని, దాతలు తమకు తోచిన విరాళం అందజేసి సహకరించాలనిపేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, మదుపల్లి చంద్రశేఖర్, జంజం రామారావు, గుడివాడ బాలకృష్ణ, కోట బద్రీనాథ్ గుప్తా, రొంపిచర్ల సురేష్, మాజేటి వెంకటేష్, గోలి సోమశేఖర్, వెచ్చా కిషోర్, కాలే పల్లి రాజశేఖర్, , బచ్చు లీలా ప్రసాదరావు, ట్రస్ట్ లీగల్ సలహాదారులు బిఎం ఎస్ దుర్గాప్రసాద్, సంకీర్తన బృందం సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం


## మానవత్వం చాటుకున్న కాచవరం నాగుర్

**కారంపూడి మేజర్ న్యూస్:** పక్షవాతంతో బాధపడుతున్న కారంపూడి మండలం, కాచవరం గ్రామం కు చెందిన శ్రీపతి ప్రభుదాస్ కు తెలుగుదేశం పార్టీకి చెందిన యువ నాయకుడు కాచివరం నాగుర్ శనివారం రూ.5000వేల ఇచ్చి మానవత్వం చాటుకున్నాడు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పంగులూరి. అంజయ్య, పంగులూరు పుల్లయ్య సూచనల మేరకు ఆర్థిక సాయం అందించడం జరిగిందని నాగుర్ మీడియా తెలిపారు. ఈ సందర్భంగా నాగురు మాట్లాడుతూ ప్రభుదాస్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున అండగా నిలబడతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో గురవయ్య, రహీం, యాకోబు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కేంద్ర రాష్ట్రాల్లో పదవులు

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు లో మాజీ ఎంపీటీసీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత షేక్ రక్త పరీక్ష రఫీ గృహంలో ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కేంద్ర, రాష్ట్ర కమిటీ లో పదవులు పొందిన నేతలకు పౌరసన్మానాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ క్రోసూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఈద సాంబిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కలిసికట్టుగా పనిచేసి జగనన్నను మళ్లీ సీఎం చేద్దామనే నినాదంతో ముందుకు సాగాలన్నారు.పెదకూరపాడు నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు కేంద్ర, రాష్ట్ర, జిల్లా, వివిధ విభాగాలలో పార్టీ పదవులు అందించిన మాజీ సీఎం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో అనేక పదవులు నియోజకవర్గానికి రానున్నాయన్నారు. పార్టీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. పదవుల పొందిన నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వెంప జ్వాలా నరసింహారావు మాట్లాడుతూ ఆఖరి శ్వాస వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి కేంద్ర కమిటీ సభ్యుడిగా పదవులు అందించిన మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కి కృతజ్ఞతలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పక్కల సూరిబాబు మాట్లాడుతూ వెంప జ్వాలా నరసింహారావు నిబద్ధతగల నేతగా కొనియాడారు. ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా శారీరికంగా, మానసికంగా దృఢంగా ఉండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో వెన్నుదన్నుగా నరసింహారావు, సాంబిరెడ్డి నిలుస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు వెంప జ్వాలా నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు సూరిబాబు, ఈదా సాంబిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కొండవీటి కోటేశ్వరరావు లను మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తో కలిసి మాజీ ఎంపీటీసీ రక్త పరీక్ష రఫీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ కార్యదర్శి సినిమా హాల్ జానీ, షేక్ చిన్న బుడా, మాజీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



షేక్ మస్తాన్ షరీఫ్ లతో కలిసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల జడ్పిటిసి కంకణాల స్వర్ణ శివాజీ, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు అంచూరు హనిమిరెడ్డి, అమరావతి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భవిరిశెట్టి హనుమంతురావు , మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల కోటేశ్వరరావు, మాగులూరి అనిల్ కుమార్, బెల్లంకొండ మండల నాయకులు చింతా రెడ్డి సాయి రెడ్డి, తెనాలి శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రాజేంద్ర, గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, గణేష్ మాధవరావు, పఠాన్ షారుక్ ఖాన్,కంచర్ల అచ్యుతరావు, కొండమీద వెంకటేశ్వర్లు, రహీం, గుడిపూడి అశోక్, షేక్ మహమ్మద్ అలీ, కరీం మాస్టర్, కంచర్ల గోవిందరావు,ఇంటూరు పిచ్చయ్య పాల్గొన్నారు.

# గామాలపాడు లో తిరుపతమ్మ అమ్మవారి అభిషేకం భజన



**దాచేపల్లి, జనవరి (మేజర్ న్యూస్).** పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి అర్ధమాల సందర్భంగా శుక్రవారం పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లోని గామాలపాడు గ్రామం లో శ్రీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి అంకమ్మ తల్లి అభిషేకాలు,భజన కార్యక్రమాన్ని మాలధారణ స్వాములు భక్తి శ్రద్ధలతో ఘనంగానిర్వహించారు.సత్యనారాయణ గురు స్వామి ఆశీస్సులతో గ్రామం లో తిరుపతమ్మ అమ్మవారి అభిషేకాల భజన కార్యక్రమాన్ని పూజారి తేలుకుట్ల అప్పయ్య గురుస్వామి నిర్వహించారు.ఈ సందర్భంగా మాలధారణ స్వాములకు భిక్ష నిర్వహించారు.అధే విధం గా గ్రామ ప్రజలకు అన్నదానం నిర్వహించారు.భజన కార్యక్రమం లో వేంకటేశ్వర్లు గురుస్వామి,సట్టు స్వామి, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ ప్రచార సేవ సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు అన్నం సైదులు గురు స్వామి, ప్రచార సేవ సమితి పల్నాడు జిల్లా అధ్యక్షులు యలమల వెంకటేశ్వర్లు, దాచేపల్లి మండల అధ్యక్షులు కొత్త రామారావు, గంటా అమర్నాథ్, నెల్లూరు శ్రీనివాసరావు,మాలధరించిన స్వాములు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల మేజర్ న్యూస్:** నియోజకవర్గం వ్యాప్తంగా ఆదివారం జరగనున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాల్లో శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని.., జయప్రదం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. అన్నీ మండలాల్లో ఆ మహనీయుడిని స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించాలని కోరారు. అలానే శనివారం ఉదయం 9.30 నిమిషాలకు స్థానిక పార్క్ సెంటర్ లో ఉన్న అన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద, తరువాత 10 గంటలకు దుర్గి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో జరిగే వర్ధంతి కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

## ప్రాంతాల అభివృద్ధిలో భాగస్వాములు కండి -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయంలో జరిగే ప్రాంతాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పలు మండలాల నుంచి వచ్చిన నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.., మండలాల పరిధిలోని గ్రామాల్లో మౌళిక వసతులపై ప్రజలు పడుతున్న ఇబ్బందులను మెరుగుపరిచేందుకు పనులు గుర్తించి, తన దృష్టికి తీసుకురావాలని కోరారు. పంచాయతీరాజ్, జిల్లా పరిషత్, ఎన్ఆర్జీఎస్, మైనింగ్ వంటి పలు గ్రాంట్ లను నుంచి నియోజకవర్గానికి నిధులు వస్తున్నాయని.., ఆ నిధులను గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా నాయకులు కృషి చేయాలని చెప్పారు. అభివృద్ధి ఫస్ట్ అనే నినాదంతో ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయల 556వ జయంతి వేడుకలు

## విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** తెలుగు భాషా వైభవాన్ని, కళలు–సాంస్కృతిక సంపదను ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన విజయనగర సామ్రాజ్య మహావీరుడు, మహానుభావుడు శ్రీకృష్ణదేవరాయల 556వ జయంతి వేడుకలను శనివారం నరసరావుపేట పట్టణంలోని బరంపేటలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించేలా ఉత్సాహంగా సాగింది. ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు హాజరై శ్రీకృష్ణదేవ రాయల విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ శ్రీకృష్ణదేవరాయలు తెలుగు జాతి గర్వకారణ మని, ఆయన పాలన కాలం తెలుగు చరిత్రలో స్వర్ణయుగంగా నిలిచిందని పేర్కొన్నారు. విజయనగర సామ్రాజ్యాన్ని శక్తివంతంగా నిర్మించడమే కాకుండా, తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన మహారాజు శ్రీకృష్ణదేవరాయలని ఎమ్మెల్యే కొనియాడారు. అష్టదిగ్గజాలతో పాటు అనేక మంది కవులను ప్రోత్సహిస్తూ సాహిత్యానికి విశేష ఆదరణ కల్పించారని తెలిపారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో ఆయన చూపిన దూరదృష్టి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు కేవలం ఒక వీరయోధుడే కాకుండా, ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా భావించిన పాలకుడని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతులు, వ్యాపారులు, కళాకారులు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు అమలు చేసి ప్రజారంజక పాలన అందించారని చెప్పారు. నేటి యువత శ్రీకృష్ణదేవరాయల జీవితం నుంచి దేశభక్తి, ధైర్యం, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువ లను అలవర్చుకోవాలని ఆయన పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషాభివృద్ధి, సంస్కృతి పరిరక్షణకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. చరిత్రను స్మరించుకోవడమే కాకుండా, ఆ మహానుభావుల ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే జయంతి వేడుకలకు నిజమైన అర్థం ఉంటుందని అన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో రాయల్ పీపుల్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి కాశీ శెట్టి రోశేశ్వరరావు, చామకూరి వెంకట్రావు, అమ్మ శ్రీనివాస్ నాయుడు, వాసవి, మిరియాల రత్న కుమారి, అలా వేణు, రంగి శెట్టి వేణు, మన్నాన్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మంద సాల్మన్ కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

## మంద సాల్మన్ ని చంపిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామంలో తెలుగుదేశం వర్గీయుల చేతిలో హత్యగావింప బడ్డ మందా సాల్మన్ మృతికి కారుకులైన వారిని తక్షణమే అరెస్టు చేయాలని శనివారం నరసరా వుపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మంద సాల్మన్ ని అన్యాయంగా అక్రమంగా పిన్నెల్లి గ్రామంలో హత్య చేయడం, ఈరోజు అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, మందా సాల్మన్ ని ఎవరైతే చంపారో వాళ్లను తక్షణమే అరెస్ట్ చేయాలని, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. అన్యాయంగా ఒక మనిషి అన్‌కాన్షియస్ లోకి వెళ్తే, కనీసం కేసు కూడా పెట్టకుండా, హెడ్ ఇంజూరీ అయితే, గ్రీవియస్ ఇంజూరీ అయినా వాళ్ళ మీద నాన్ బెయిల బుల్ సెక్షన్లు పెట్టకుండా, బెయిలబుల్ సెక్షన్లు పెట్టి వాళ్ళకి కొమ్ముకాసినందుకు సి.ఐ ని, ఎస్.ఐ ని అరెస్ట్ చేయాలన్నారు. రాష్ట్రంలో సాన్మల్ లాంటి ఎంతోమంది దళితుల మీద దాడులు జరుగుతు న్నాయి. ఈ రాష్ట్రంలో దళితుల మీద అన్యాయంగా దాడులు చేస్తూ అత్యాచారాలు, హత్యలకు పాల్పడుతున్నారని ఈ దాడుల్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రానున్నదని మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎవరైతే ఈ ఘటన కార్యక్రమాన్ని పోలీసులు ఉన్నారో వాళ్లందరి మీద సిబి సిఐడి కానీ సిబిఐ దర్యాప్తు కానీ వేసి వీళ్ళంద ర్నీ సర్వీస్ నుంచి తొలగించే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ సమైక్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. మంద సాల్మన్ కుటుంబానికి న్యాయం చేసేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఎవరైతే పిన్నెల్లి గ్రామము విడిచి వేరే గ్రామాలకు వెళ్లి బతుకుతు న్నారో వాళ్ళందర్నీ ఈ ప్రభుత్వం బాధ్యత తీసుకొని తిరిగి గ్రామానికి తీసుకొచ్చేదాకా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఒక దళిత వ్యక్తి మంద సాల్మన్ చనిపోతే ఆ భౌతిక దేహాన్ని కూడా దహన సంస్కారాలు చేయకుండా ఆపే కార్యక్రమం ఈ కూటమి ప్రభుత్వం చేసిందని ఇదేమి రాజ్యాంగం అని ప్రశ్నించారు.? లోకేష్ మాట్లాడితే రెడ్బుక్ రాజ్యాంగం అంటున్నారని రెడ్బుక్ రాజ్యాంగం అంటే మనుషుల్ని చంపి, చంపిన వాళ్ళని కనీసం దహన సంస్కారాలు కూడా చేయకుండా ఆపడమేనా అని ఈ కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరణించిన మంద సాల్మన్ కుటుంబ సభ్యులతో మాట్లాడటం జరిగిందని వారికి ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యావత్తు ఆ కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## వాహనదారులు నిబంధనలు పాటించాలి



**మంగళగిరి మేజర్ న్యూస్:** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని రూరల్ సీఐ ఏవి బ్రహ్మం తెలిపారు. శనివారం రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తో కలసి మంగళగిరి రూరల్ పరిధిలోని కాజా టోల్ ప్లాజా, పెదవడ్లపూడి గ్రామ సెంటర్, ఎర్రబాలెం డాన్ బోస్కో సెంటర్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ బ్రహ్మం మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, నార్త్ సబ్ డివిజన్ డి.ఎస్.పి సిహెచ్ మురళీకృష్ణ సూచనల మేరకు వాహన తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనానికి సంబంధించిన రికార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ వంటివి చేయరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించే ఉద్దేశంతో వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐలు రవితేజ, సురేష్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధితో పేద కుటుంబాలకు భరోసా

## మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్

**మంగళగిరి మేజర్ న్యూస్ :** పేద కుటుంబాల్లో సీఎం సహాయనిధి భరోసా కల్పిస్తుందని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ అన్నారు. మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడిలో శనివారం ఆయన పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. గ్రామానికి చెందిన సూధన గుంట నరసింహారావుకు రూ.75,866, యేళ్ల సామ్రాజ్యం కు రూ.55,783, ఈదర రామ్మోహనరావుకు రూ.35,641, మన్నం శిరోమణికి రూ.25 వేలు, చింతల శ్రీదేవికి రూ.25,541, షేక్ గౌసియా కు రూ.20 వేల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ... నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఆరుగురు బాధితులకు రూ.2,37,831 లను అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వం నిరుపేదలను సీఎం సహాయనిధి ద్వారా ఆర్థికంగా ఆదుకుంటుందని తెలిపారు. తమకు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి నారా లోకేష్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, కనపాల సాగర్, మొద్దుకూరి రమేష్, యేమినేని సుధాకర్, కిషోర్,



కటారి సాంబయ్య, కాకర్లమూడి సారంగపాణి, ఎండి కరిముల్లా, జాలాది సందీప్, బుల్లబ్బాయి, ఓంకార్, పత్రా శ్రీనివాసరావు, గుడిమెట్ల ఎల్లయ్య, శ్రీమన్నారాయణ, బాజీ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి నిధులు రూ. 1.37 కోట్లతో 6 రహదారులు మంజూరు

## - ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

**పెదకాకాని మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 1.37 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలో 6 CC రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన సమయంలో ప్రజలు కోరిన అభివృద్ధి చేసేందుకు ప్రాధాన్య క్రమంలో భాగంగా గ్రామాల్లో ప్రజలకు అత్యంత అవసరమైన ఆరు రహదారుల నిర్మాణానికి రూ.1.37 కోట్లతో రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ద్వారా జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు అయినట్లు తెలిపారు త్వరితగతిన రహదారుల నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు పెదకాకాని మండలంలో పెదకాకాని గ్రామం సుందరయ్య



కాలనీలో అంతర్గత రోడ్లుకు రూ.25 లక్షలతో C. C రోడ్డు నిర్మాణం పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం R&B రోడ్డు నుంచి స్వర్ణపురి కాలనీ వరకు రూ.20 లక్షలు లతో C. C. రోడ్డు నిర్మాణం పెదకాకాని మండలం నంబూరు గ్రామం యాదవ పాలెం మెయిన్ రోడ్డుకు రూ.15 లక్షలతో C. C. సైడ్ కాల్వలు నిర్మాణం చేబ్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో S.T కాలనీ నుంచి లెమల్లేపడు డొంక వరకు రూ 26 లక్షలు లతో C. C రోడ్డు నిర్మాణం. చేబ్రోలు మండలం వేజెండ్ల గ్రామంలో ముస్లిం స్మశానం లో రూ.25 లక్షలలతో C. C. రోడ్డు నిర్మాణం చేబ్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో అంతర్గత రోడ్లు కు 25 లక్షలు లతో C. C. రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్ తెలిపారు.

# ఆనాటి ఆ స్నేహం... ఆనందగీతం...!!



- ❖ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల అ'పూర్వ'కలయిక
- ❖ నాటి ఉపాధ్యాయులకు సత్కారం



**ముప్పాళ్ల మేజర్ న్యూస్ :** లెక్కల మాస్టారు కొడతారని క్లాసు ఎగ్గొట్టి కాల్వకట్టలపై తిరిగిన రోజులు, పరీక్షలంటే భయపడి జ్వరమంటూ బడికి డుమ్మాకొట్టిన సందర్భాలు గుర్తు చేసుకొని ఆనాటి ఆ పాత మధురాలను నెమరేసుకొన్నారు. బడి ఈడు బాల్యాన్ని కళ్లముందుకు తెచ్చుకొన్నారు. కులశప్రశ్నల పరంపర అనంతరం పాత శాలలో కలియతిరిగారు. దోస్తులను గుర్తు పట్టి ఆనాటి ముద్దుపేర్లలో పలకరించు కున్నారు.ఏరా ఎలా ఉన్నావ్ ? నువ్వేమీ మారలేదు రా... అంటూ. మరామర్శించుకుని పరవశించి పోయిన ఆ 'పూర్వ'కలయిక ఇది.

### 1988-1993 పూర్వ విద్యార్థుల కలయిక

ముప్పాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 1988 - 1993 పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక శనివారం కోలాహలం జరిగింది. పదవ తరగతిలో 15 ఏళ్ల వయసులో విడిపోయి సుమారు 33 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు.ఆ నాటి ఆ స్నేహ గీతం ఆనందగీతమంటూ





మురిసిపోయారు నేస్తాలు. రోజూ గ్రామంలో కొంతమంది తారసపడుతున్నా ఎక్కువ మంది స్నేహితులు మాత్రం దూరం ప్రాంతాలలోనే ఉంటారు. వారందరూ ఇలా సంక్రాంతి సెలవులలో సమావేశమై కలు సుకోవడం ఓ మధురాను భూతని పేర్కొంటున్నారు.

### నాటి ఉపాధ్యాయులకు సన్మానం

సరిగ్గా పాఠశాల సమయానికి బెత్తం తీసుకొని గేటు దగ్గర నిలబడే పూర్వ హెచ్ ఏం మానం సుబ్బారావు, పొట్ట కోస్తే అక్షరం ముక్క రాదు వెధవల్లారా అంటూ తిట్టే.. లెక్కల మాస్టారు మారూరి లింగారెడ్డి, టెస్ట్ బుక్ చూడకుండా చరిత్ర పాఠం చెప్పే గిరిజా కుమారి, ఎమ్ ఎస్ ఆర్ కే ప్రసాద్, హిందీ టీచర్ సూరయ్య, పీడీ రంగారెడ్డి, లను సన్మామించారు. కొద్ధ మంది ప్రోత్సాహం, చొరవ కారణంగా ఇంత మంది పూర్వవిద్యార్థులు కలుసు కోవడం జరిగింది. పాఠ శాల అభివృద్ధికి మన భాధ్యత ఏంటీ అంటూ చర్చించు కోవడం అభినందనీయమైంది. అందు బాటులో ఉన్న నాటి గురువు లను సత్కరించారు. కార్య క్రమంలో సుమారు 60 మంది విద్యార్థు లు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణంలోని ఇటికంపాడు రోడ్డులో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అధ్యక్షతన పొన్నూరు నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ (టాస్క్ ఫోర్స్) కార్యక్రమం ఈనెల 19వ తారీకు సోమవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించడం జరుగుతుందని పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త అంబటి.మురళీకృష్ణ పిలుపునిచ్చారు. అంబటి. మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి టాస్క్ ఫోర్స్ కమిటీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు, విజయవాడ, గుంటూరు పార్లమెంట్ పరిశీలకులు మోదుగుల. వేణుగోపాల్ రెడ్డి, శ్రీ పోతిన మహేష్, మంగళగిరి, గుంటూరు తూర్పు, తెనాలి, తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల సమన్వయకర్తలు దొంతిరెడ్డి వేమారెడ్డి, షేక్ నూరి ఫాతిమా, అన్నాబత్తిన శివకుమార్, శ్రీ డైమండ్ బాబు, బలసాని కిరణ్ కుమార్ తదితరులు పాల్గొంటారని అన్నారు.కావున ఈ సమావేశంలో జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా, నియోజకవర్గ, మండల అనుబంధ విభాగాల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ముస్లిం ఖబరస్తాన్లో మెగా సానిటేషన్ డ్రైవ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డులో గల ముస్లిం మైనారిటీల ఖబరస్తాన్లో శనివారం సాయంత్రం మెగా సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పారిశుధ్య కార్మికులు పాల్గొని విస్తృతంగా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖబరస్తాన్లో పారిశుధ్యం మెరుగుపరచడంతో పాటు అవసర మైన మౌలిక వసతులు కల్పించేం దుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీధిలైట్ల ఏర్పాటు, వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ సదుపా యాల కల్పన, పరిసర ప్రాంతాల శుభ్రత వంటి పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి వర్గానికి సమానంగా మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, మైనారిటీల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు స్పష్టం చేశారు.

# కాసు మహేష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన మొక్కరాల వెంకట్రావు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి బీసీ సెల్ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా మొక్కరాల వెంకట్రావు అనే నన్ను నియమించిన వైసీపీ మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి నరసరావుపేట లోని నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి జిల్లా వైఎస్ఆర్సిపి బీసీ సెల్ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ మొక్కరాల వెంకట్రావుకు శాలువా కప్పి అభినందించిన కాసు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ రాబోవు మున్సిపాలిటీ, మండల ఎలక్షన్ లో చురుకుగా పాల్గొని, పార్టీ గెలుపు కోసం కృషి చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో శెట్టుపల్లి పూర్ణ వైయస్ఆర్ సిపి స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ, సిద్ధారపు గాంధీ వైఎస్ఆర్సిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు, ముదేల వెంకటేశ్వర రెడ్డి, చింతపల్లి సైదా మాజీ ఎంపీపీలు, మందా సుధీర్ పిడుగురాళ్ల టౌన్ యువజన అధ్యక్షుడు, చల్లగొల్ల స్వామి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి, ముదేల శ్రీనివాస్ రెడ్డి, పెంటు సాహెబ్ వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**జీఎంసీ కమిషనర్ మయూర్ అశోక్ ని కలిసి ఏపీజిఈఎస్ ఎ.రాష్ట్ర నాయకులు**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు అసోసియేషన్ అమరావతి రాష్ట్ర నాయకులు శనివారం గుంటూరు మున్సిపల్ కమిషనర్ గా విధుల్లోకి చేరిన మయూర్ అశోక్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ నందు పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులకు క్రమశిక్షణ చర్యలు పెండింగ్లో ఉన్నందున వారికి పదోన్నతులు రాక నష్ట పోవాల్సిన పరిస్థితి ఉందని గౌరవ మున్సిపల్ కమిషనర్ మయూర్ అశోక్ దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది .కమీషనర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు అసోసియేషన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి చాంద్ బాష గుంటూరు జిల్లా అధ్యక్షులు రెహమాన్, ఉపాధ్యక్షులు సదా, నగర శాఖ కొటేశ్వర రావు, మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను బలంగా వినిపించాలి

**సమన్వయకర్త డాక్టర్ గజ్జల భార్గవ్ రెడ్డి**



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల వైయస్సార్సీపి నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమితులైన సింగారెడ్డి అచ్చిరెడ్డి.. నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఆయన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా భార్గవరెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో తక్కువ జీతాలకే పని చేసే ఉపాధ్యాయుల సమస్యలను, వారి డిమాండ్లను అవసరమైన సందర్భంలో ప్రభుత్వానికి బలంగా వినిపించాలని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. పార్టీ తరఫున అవసరమైన సహకారం అందిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, టీచర్స్ యూనియన్ టీచర్స్ నాగిరెడ్డి, శేషయ్య, శ్యామ్, నాగేశ్వరావు, కుమార్ రెడ్డి, ఎం శ్రీనివాస్ రెడ్డి, అచ్చి రెడ్డి, రామిరెడ్డి, అంకేశ్వరరావు, వినోద్, బ్రహ్మ రెడ్డి, బి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మధు, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కుట్రలో భాగమే పిన్నెల్లిలో దళిత వ్యక్తి హత్య

- ఎమ్మెల్యే యరపతినేని పై అసత్య ప్రచారం చేసిన కాసు మహేష్ రెడ్డి పై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు
- పల్నాడు జిల్లాలో వైసీపీ మాజీ ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టి రౌడీ షీట్ ఓపెన్ చేయాలని డిమాండ్



**మాచర్ల మేజర్ న్యూస్:** గత ప్రభుత్వంలో వైసిపి పార్టీ సొంత కార్యకర్తలను రెచ్చగొట్టి, రౌడీలుగా, క్రిమినల్స్ గా మార్చారని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ అన్నారు. మాచర్ల లోని వ్యక్తిగత కార్యాలయంలో కుమార్ మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితులతో పాటు అన్ని వర్గాల వైసీపీ నాయకులను, కార్యకర్తలను క్రిమినల్ చర్యలకు ప్రోత్సహించి అనేక హింస కార్యక్రమాలు వారి చేత చేపించడం జరిగినదని, ఎందుకంటే భవిష్యత్తులో ఎప్పుడైనా వారు వైసిపి పార్టీని వీడే ఆలోచన చేస్తే వారిపై ఉన్న కేసులను చూపి భయపెట్టడానికి జగన్మోహన్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు పెద్ద కుట్రపన్నారన్నారు.దానిలో భాగమే పిన్నెల్లిలో చనిపోయిన శాంసన్ 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అతను చేసిన అరాచకాలు,టిడిపి నాయకులను కార్యకర్తలను భయపెట్టి, వారిపై దాడులు చేసి ఊరు దాటించినా విషయం స్థానిక గురజాల నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు.ఇప్పుడు చనిపోయిన సాంసంగ్ మృతదేహంతో శవ రాజకీయాలు చేయడానికి స్థానిక మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి, జిల్లా వర్కింగ్ వైసిపి ప్రెసిడెంట్ గోపిరెడ్డి, మాజీ మంత్రి విడుదల రజిని పూనుకున్నారని ధ్వజమెత్తారు.పిన్నెల్లి లో దళిత వ్యక్తి హత్యకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మరియు కూటమీనేతలు కారణం అనడం దుర్మార్గం అన్నారు.ఇలాంటి అసత్య ప్రచారాలు మా కూటమి నాయకులపై నింద మోపితే పరువు నష్టం పిటిషన్ వేస్తామని హెచ్చరించారు.అందుకే గత ప్రభుత్వంలో ప్రజాస్వామ్యాన్ని ఉల్లంఘించి సొంత కార్యకర్తలను రౌడీలుగా మార్చిన పల్నాడు జిల్లాలో ఉన్న వైసిపి మాజీ ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టి, రౌడీ షీటర్లుగా వారిపై కేసు నమోదు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము అన్నారు.గత ప్రభుత్వంలో గురజాల నియోజకవర్గం లో దళితులైన దోమతోటి విక్రమ్,రాష్ట్రంలో డాక్టర్ సుధాకర్ దుగ్గిరాల కరుణాకర్,డ్రైవర్ సుబ్రహ్మణ్యం,రేపల్లె రైల్వే స్టేషన్లో దళిత మహిళ నిండు గర్భిణీ పైఅత్యాచారం లాంటివి జరిగినప్పుడు ఆనాడు అధికారంలో ఉన్న మీ వైసీపీ నాయకులకు అప్పుడు కనపడలేదా మా దళితులు అని ఘాటుగా విమర్శించారు, దళితుల పేరు పలికే అర్హత జగన్మోహన్ రెడ్డి గాని, వైసీపీ నాయకులకు ఎలాంటి అర్హత లేదని చెప్పారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,వైసీపీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా దళితులు చాలా దూరంగా వారికి ఉండాలని హితవు పలికారు. ఈ సమావేశంలో తెలుగుయువత నాయకులు చల్లగుండ్ల అబ్రహం, సాతులూరి యాకోబు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులు, ఆగిపోయిన అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తాం

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తాం
- కమిషనర్ను కలిసిన జీఎంసీ ఉద్యోగులు
- మీడియాతో నగర పాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కె మయూర్ అశోక్







**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగర ప్రజలకు మెరుగైన పారిశుద్యం, త్రాగునీటి సరఫరా, మౌళిక వసతుల కల్పనకి అధిక ప్రాధాన్యత ఇస్తామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అన్నారు. శనివారం నగర పాలక సంస్థలోని కమిషనర్ ఛాంబర్ లో నగర కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, నగరంలోని అన్ని ప్రదేశాలలో క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి అందే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించుటకు కృషి చేస్తామన్నారు. గుంటూరు నగరంలో షుమారు 10 లక్షల మంది జనాభా ఉన్నారని, నగరం సిఆర్డిఏ పరిధిలో కీలక నగరంగా ఉందని, దానికి తగ్గట్టుగానే నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది సహకారంతో గుంటూరు నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ గా భాధ్యతలు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు ధన్యవాదాలని, అందుకు తగిన విధంగా నగర అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో కృషి చేస్తామన్నారు. గత సంవత్సరం



గుంటూరు నగర పాలక సంస్థకు స్వచ్ఛ భారత్, ఎన్ క్యాప్ సిటిగా వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్థల నుండి వివిధ అవార్డులు వచ్చాయని, వాటిని కొనసాగిస్తూ, భవిష్యత్తులో మెరుగైన ర్యాంకింగ్ లు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందించే వివిధ పథకాలను విజయవంతంగా ప్రజలకు అందేలా అమలు చేస్తామన్నారు. గుంటూరు నగరంలో ప్రస్తుతం జరుగుతున్నవివిధ అభివృద్ధి పనులను వేగంగా జరిగేలా, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయుటకు కృషి చేస్తామన్నారు. నగరంలో ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్స్ తో పాటు ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్ట్ లను నిర్దేశిత గడువు మేరకు పూర్తి చేసి జాతీయ స్థాయిలో గుంటూరు నగరాన్ని నంబర్ 1 నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు.

# సరస్ మేళా మహిళల ఆర్థిక స్వావలంబనకు పునాది

- తూర్పు ఎమ్మెల్యే నసీర్
- పారిశ్రామికవేత్తలు మారేందుకు దోహదం
- అన్ని స్టాల్స్ లో ఉత్పత్తుల అద్భుతం
- సరస్ మేళాను సందర్శించిన గుంటూరు
- ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి మహిళలతో మాట్లాడిన ఎమ్మెల్యే నశీర్
- సరస్ మేళా ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి పెమ్మసానికి ధన్యవాదాలు

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** దేశంలో మహిళా ఆర్థిక సాధికారత కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో గుంటూరులో చేపట్టిన సరస్ మేళా సూపర్ సక్సెస్ అయ్యిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరులోని నరసరావుపేట రోడ్డులో ఏర్పాటు చేసిన సరస్ మేళాను ఎమ్మెల్యే నసీర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి ఆయా ఉత్పత్తుల తయారీ, విక్రయాల గురించి డ్వాక్రా సంఘాల సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన గ్రూపు సభ్యులతో మాట్లాడారు. అక్కడ సంఘాల నిర్వహణ వంటి వాటి వివరాల గురించి ఆరా తీశారు. గుంటూరు నగరంలో ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని అడిగారు. దీనిపై ఆయా డ్వాక్రా సంఘాల సభ్యులు సానుకూలంగా స్పందించారు. ఫుడ్ కోర్టును పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్ అక్కడ వంటకాల రుచి చూసి .. చాలా బాగున్నాయంటూ కితాబిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఢిల్లీ వంటి మహానగరంలో ఏర్పాటు చేసే ఇలాంటి మేళాలను గుంటూరు నగరానికి తీసుకురావడం శుభపరిణామమన్నారు. దేశ వ్యాప్తంగా 21 రాష్ట్రాల నుంచి 600 SHG గ్రూపుల ద్వారా సుమారు 320 స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు డ్వాక్రా సంఘాల మహిళలు తరలి రావడం సంతోషకరమన్నారు. సరస్ మేళా గ్రామీణ మహిళలు, స్వయం సహాయ సంఘాల జీవితాల్లో ఎన్నో సానుకూల మార్పులు తీసుకొచ్చిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు దోహదపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వ సహకారంతో మహిళలు వ్యాపార రంగాల్లో విజయవంతం కాగలమనే ఆత్మవిశ్వాసం పొందారని చెప్పారు. ఉద్యోగాలపై ఆధారపడకుండా



స్వయం ఉపాధితో జీవించగల స్థితికి మహిళలు చేరుకున్నారని వెల్లడించారు. జాతీయ స్థాయి సరస్ మేళా గ్రామీణ మహిళల శక్తి, స్వయం ఉపాధి సామర్థ్యం, నాయకత్వ ప్రతిభకు ప్రత్యక్ష నిదర్శనమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమానికి రూపకల్పన చేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళల విజయాలే ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ అని చెప్పారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దేందుకు ఇలాంటి మేళాలు దోహదం చేస్తాయన్నారు.

# మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలు రాష్ట్రానికే ఆదర్శం

- రసవత్తరంగా కొనసాగుతున్న ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలు
- 28వ రోజు పోటీలను సందర్శించిన ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ముత్తుముల అశోక్ రెడ్డి









**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 మ్యాచ్‌లు గత 28 రోజులుగా రసవత్తరంగా కొనసాగుతున్నాయి. 28వ రోజు అనగా శనివారం క్రికెట్ పోటీలను తిలకించేందుకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, గిద్దలూరి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రత్యేకంగా విచ్చేశారు. ముందుగా బోగి ఎస్టేట్స్ కు చేరుకున్న ఎమ్మెల్యే లకు మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు ఘనస్వాగతం పలికారు. డాడీ ఎఫ్.సి జేయస్సార్, భీమ్స్ ఆర్మీ జట్లకు టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ యువతకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. నెల రోజుల పాటు క్రీడాకారులకు, క్రీడాభిమానులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా క్రికెట్ పోటీలను అన్ని ఏర్పాట్లతో ఉత్సాహంగా నిర్వహిస్తుండటం గొప్ప విషయమని పేర్కొన్నారు. మంగళగిరిలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుయని చెప్పారు. పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి మంగళగిరి నియోజకవర్గానికి పేరు తేవాలని ఎమ్మెల్యేలు క్రీడాకారులను కోరారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆకుల ఉమా మహేశ్వరరావు, కనికళ్ళ చిరంజీవి, కాసరనేని జస్వంత్, గద్దె వాసు, వల్లూరు నరసింహారావు, మేళం ఆనంద మోహన్,ఇట్టా భాస్కర్,కాటాబత్తుని సాగర్ బాబు,గోవాడ దుర్గారావు,షేక్ ఖాసింబాబు, పర్వతనేని హర్ష, గోసాల రాఘువ,కట్టెపోగు కిషోర్, చెల్లూరి సత్యన్నారాయణ, దేవరపల్లి మహేష్ బాబు, వంగర హనుమాన్, బొబ్బ రవితేజ,షేక్ ఆరిఫ్, షేక్ ఖాదర్,బుడ్డా రవి,పిన్నిబోయిన నరేంద్ర, కొండా జనార్దన్, శ్రీను, గోపి మోదీ తదితరులు పాల్గొన్నారు.

# హత్యకేసులో నలుగురు నిందితులు అరెస్ట్



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి యడ్ల లింగయ్య కాలనీ శివారు టీచర్స్ కాలనీలో ఇటీవల జరిగిన హత్య కేసులో నలుగురు నిందితులను త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శనివారం సీఐ సాంబశివరావు ఆధ్వర్యంలో నిందితులతో పట్టణంలో రోడ్డు షో నిర్వహించారు. ఈ నెల తొమ్మిదవ తేదీన తెనాలికి చెందిన ఏసీ మెకానిక్ షేక్ ఫయాజ్ అహ్మద్ హత్య కు గురయ్యాడు. త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సాంబశివరావు సారధ్యంలో, పోలీసు సిబ్బంది సీన్ రీ కన్స్ట్రక్షన్ లో భాగంగా నిందితులను చెంచుపేటలో రోడ్డుపై నడిపించారు. హత్యకు ముందు బీరు సీసాలు, మాస్కులు కొనుగోలు చేసేందుకు నిందితులు వెళ్లిన వైన్ షాప్, ఫార్మసీ లో కి నిందితులను తీసుకువెళ్లి విచారణ జరిపారు. ఈ సందర్భంగా త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ఫయాజ్ అహ్మద్ హత్య కేసులో మొత్తం ఆరుగురు నిందితులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సాంబశివరావు తెలిపారు. ఈ ఘటనపై ఆదివారం డిఎస్పి జనార్ధనరావు విలేకరుల సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని, భవిష్యత్తులో నేరాలు పాల్పడకుండా కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. చట్టం తనపని తాను చేసుకుపోతుందని సిఐ సాంబశివరావు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు కరీముల్లా, ప్రకాశరావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి - మరో యువకుడికి తీవ్ర గాయాలు

**మంగళగిరి మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా, మంగళగిరిలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. సేకరించిన వివరాల మేరకు మంగళగిరి పట్టణం ఇందిరానగర్ లో నివాసముంటున్న పెండెం రామకృష్ణ బంగారపు పనిచేసుకుంటూ భార్య, కుమారుడు, కుమార్తెతో జీవనం సాగిస్తున్నాడు. కుమారుడు జయంత్ బవన్ (21) బిబిఎ పూర్తిచేసి ప్రస్తుతం ఇంటివద్దనే ఉంటున్నాడు. సంక్రాంతి పండుగ రోజున స్నేహితులో కలసి బయటకు వెళుతున్నానని చెప్పి శుక్రవారం సాయంత్రం కారును తీసుకుని వెళ్ళాడు. అదే రోజు రాత్రి సమయంలో తమ కుమారుడు జయంత్ తో పాటు అతని స్నేహితుడు నాగార్జున విజయవాడ వైపు నుండి గుంటూరు వెళుతుండగా మంగళగిరి లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ సమీపంలో జాతీయ రహదారి పై కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టింది. కారు పల్టీలు కొడుతూ రోడ్డుకు అవతలవైపు పడింది. దీంతో కారు డ్రైవ్ చేస్తున్న జయంత్ తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108కు, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు జయంత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించగా, స్నేహితుడు నాగార్జునకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సమీపంలోని మణిపాల్ హాస్పిటల్కు తరలించారు. జరిగిన ఘటనపై మంగళగిరి పట్టణ ఎస్ ఐ శ్రీహరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అక్రమ కట్టడాలపై మలాటు దెబ్బ

**అనుమతులు లేకుండా భవంతులు నిర్మిస్తే చూస్తూ ఊరుకోం...**

**జీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు**

సూర్య ఎఫెక్ట్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలో అక్రమ కట్టడాలపై నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. నిర్మించిన గోడలను మలాటు దెబ్బలతో నేలకూలుస్తున్నారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని 44వ డివిజన్ లో గల కోరిటపాడు ప్రధాన రహదారి పక్కనే అనుమతి లేకుండా భవన నిర్మాణం జరుగుతున్న తీరుపై నేటి దినపత్రిక సూర్య శనివారం ప్రచురితమైన పత్రికలో ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ప్రజలందరూ సంక్రాంతి సంబరాలలో తెలియాడుతుండగా కొందరు ఉద్యోగుల సహకారంతో భవన నిర్మాణదారులు సైలెంట్ గా వారి నిర్మాణాలను యదేచ్ఛగా చేపడుతున్నారని “గుంటూరు నగరంలో పెరుగుతున్న అక్రమ కట్టడాలు”. అనే శీర్షికతో అక్రమ నిర్మాణాల విషయాన్ని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నగర పాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ , సిటీ ప్లానర్ రాంబాబు 132 సచివాలయం పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని గుర్తించి శనివారం ఉదయం అక్రమ నిర్మాణాల తొలగింపు దళం సభ్యులతో ఈ నిర్మాణాలను కూల దోశారు. అక్రమ నిర్మాణాలపై నగర పాలక సంస్థ కఠిన చర్యలు తీసుకుంటుందని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అక్రమ నిర్మాణదారులను హెచ్చరించారు.



# అప్పుల ఉక్కుపాదంలో కౌలు రైతు బలవన్మరణం



**దుర్గి మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దుర్గి మండలం ముటుకూరు గ్రామానికి చెందిన కౌలు రైతు మట్టపల్లి లింగయ్య (38) అప్పుల భారం తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. లింగయ్య తన సొంతంగా ఉన్న 2 ఎకరాల పొలంతో పాటు మరో 6 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. గత నాలుగు సంవత్సరాలుగా పంటల సాగుకు భారీగా పెట్టుబడులు పెట్టడంతో అప్పులు పెరిగిపోయి, ఆర్థిక ఒత్తిడితో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలుస్తోంది.అతని సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు దుర్గి ఎస్సై సుధీర్ కుమార్ తెలిపారు. కుటుంబ సభ్యులు లింగయ్యను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా,మార్గమధ్యంలోనే ఆయన మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు.మృతుడు లింగయ్యకు భార్య శ్రావణి (28)తో పాటు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మన అనిల్ రావిపూడి మంగళగిరి విచ్చేశారు!



**మంగళగిరి, మేజర్ న్యూస్:** సంక్రాంతికి సూపర్ డూపర్ హిట్ ఇచ్చిన మన శంకర్ వరప్రసాద్ గారు మూవీ డైరెక్టర్ అనిల్ రావిపూడి శనివారం సాయంత్రం మంగళగిరి విచ్చేశారు. మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్, నయనతార స్టార్ డమ్ తో బాక్సాఫీస్ బద్దలు కొట్టిన అనిల్ రావిపూడి సినిమా ప్రదర్శిస్తున్న ఊర్వశి థియేటర్ ను ఫస్ట్ షో సమయంలో రావడంతో ఒక్కసారిగా అభిమానులు కేరింతలు కొట్టారు. అనిల్ రావిపూడి రావడంతో ఆపరేటర్ సినిమాను 14 నిమిషాల సేపు ఆపివేశారు. ఈ సందర్భంగా స్క్రీన్ వద్దకు చేరుకున్న స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ప్రేక్షకులకు అభివాదం చేస్తూ సందడి చేశారు. తన సెల్ఫోన్లో లైట్ వేసి ప్రేక్షకులందరూ తమ సెల్ ఫోన్ లలో లైట్లు వేసి ఊపాలంటూ లైబద్దంగా అనిల్ స్టెప్పులు వేశారు. సినిమా బాగుందా అంటూ ప్రశ్నించడంతో ప్రేక్షకులు కేరింతలు కొట్టారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# జీఎంసీ కమిషనర్ కె.మయూర్ అశోక్ రాకతో అభివృద్ధిలో వేగం పుంజుకుంటుంది

## ఏపీ ఎన్జీవో ఎస్ ' అసోసియేషన్ నాయకులు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** కమిషనర్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించిన కె.మయూర్ అశోక్ ని, గుంటూరు జిల్లా ఏ పి ఎన్ జి ఓ ఎస్ ' అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సంఘ డైరీ ని అందించి పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా ఏపీ ఎన్జీవో ఎస్ అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాస్ రావు, జిల్లా కార్యదర్శి ఆరాధ్యుల శ్యామ్ సుందర్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు సి. హెచ్. అనిల్ కుమార్, దుర్గారావు, సయ్యద్ జానీ బాషా బి.కృష్ణ కిషోర్, కే.విజయ్ విజయలక్ష్మి తో పాటు ఏ పి ఎన్ జి ఓ ఎస్ ' సిటీ అధ్యక్షులు ఎస్ పి ఎస్ సూరి, సిటీ ట్రెజరర్ జి. వి.కోటేశ్వర రావు, సిటీ వైస్ ప్రెసిడెంట్లు ఎం.శ్రీనివాసరావు, అంకమ్మరావు బి.సాంబశివరావు, సోమశేఖర్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో గుంటూరు నగర అభివృద్ధి, మున్సిపల్ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఉద్యోగుల సహకారం, సంక్షేమ అంశాలు, ప్రజలకు మెరుగైన సేవల అందింపు వంటి అంశాలపై సానుకూలంగా చర్చ జరిగింది. నూతన కమిషనర్ నాయకత్వంలో గుంటూరు నగరం మరింత అభివృద్ధి చెందాలని, పరిపాలనలో పారదర్శకత, ప్రజాహితం ప్రధానంగా నిలవాలని సంఘ నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మయూర్ అశోక్ ఏ పి ఎన్ జి ఓ ఎస్ల ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఉద్యోగుల సహకారంతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం - మందా సాల్మన్‌ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

- వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సురేంద్ర
- పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ
- తాడికొండ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు దళిత వ్యతిరేకి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గెద్దటి సురేంద్ర ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలోనే వైఎస్సార్సీపీ కార్యకర్త మందా సాల్మన్ హత్య జరిగిందని ఆయన ఆరోపించారు. హత్యా రాజకీయాలకు సృష్టి పలకని పక్షంలో తగిన గుణపాఠం నేర్పిస్తామని హెచ్చరించారు. పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం పరిధిలోని పిన్నెల్లి గ్రామానికి చెందిన మందా సాల్మన్‌ను టీడీపీ గూండాలు పాశవికంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ వైసీపీ ఎస్సీ సెల్ గుంటూరు జిల్లా విభాగం ఆధ్వర్యంలో శనివారం లాడ్జి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా జరిగింది. దీనికి ముందుగా దళితులపై ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా గొంతెత్తి నినదిస్తూ అంబేద్కర్ విగ్రహం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం మీదుగా కథం తొక్కుతూ తిరిగి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా గెద్దటి సురేంద్ర మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే రాష్ట్రంలో దళితులపై ఎన్నో దాడులు, హత్యలు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కోవలోనే అనారోగ్యంతో బాధ పడుతున్న భార్యను చూసేందుకు అనివార్య పరిస్థితుల్లో పిన్నెల్లి వచ్చిన కార్యకర్త మందా సాల్మన్‌ను రాడ్లతో కొట్టి అత్యంత పాశవికంగా హత్య చేశారని ఆరోపించారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని సురేంద్ర ప్రకటించారు. పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు స్వతహాగా దళిత వ్యతిరేక భావజాలం కలిగిన రాజకీయ నాయకుడన్నారు. మందా సాల్మన్ హత్య కూడా ఆ భావజాలంతో జరిగిందేనని తెలిపారు. రాష్ట్రంలోని పోలీసు వ్యవస్థ చట్టాన్ని పక్కనపెట్టి చోద్యం చూస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూనీ అయిందని పేర్కొన్నారు. తాడికొండ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు మాట్లాడుతూ సాల్మన్ హత్యను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుపరుస్తూ వైసీపీలో యాక్టివ్‌గా ఉండేవారిని అంతమొందించే ప్రక్రియ కొనసాగుతుందని ఆరోపించారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని నిందించారు. గతంలో కారంచేడు, నీరుకొండలో తెలుగుదేశం శ్రేణులు దళితులను ఊచకోత కోసిన తర్వాత ఉవ్వెత్తున ఎగిసిపడిన ఉద్యమం నాటి తెలుగుదేశం ప్రభుత్వ పతనానికి ఎలా అయితే దారితీసిందో.. సరిగ్గా పిన్నెల్లి ఘటన కూడా కూటమి ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీఈసీ సభ్యులు మందపాటి శేషగిరిరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గులాం రసూల్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, కార్పొరేటర్లు పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), బోడపాటి కిషోర్, పూనూరి నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ నేతలు త్రివేణి, ఆళా కిరణ్, అంకాల రాజు, ప్రభు, కిరణ్, పలు అనుబంధ విభాగాల నేతలు శేషసాయి పవన్, పఠాన్ సైదాఖాన్, కోటి, రాజేష్, షరీఫ్, పేరుపోగు బాబు, గనిక జాన్సీ, పిల్లి మేరీ, స్వర్ణ, భాగ్యారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కొనసాగిన సాంస్కృతిక ప్రదర్శనలు

### -ప్రదర్శనలు వీక్షించిన జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ కె మయూర్ అశోక్,



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** సరస్ మేళా ప్రాంగణం లోని కళా వేదికపై శనివారం సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు ఉత్సాహంగా కొనసాగాయి. తమిళనాడు రాష్ట్రం తిరుచ్చి కళాకారులు వాయిద్యాలు, సాంప్రదాయ వేషధారణ తో ప్రదర్శించిన కరకట్ట నృత్యం వారి సంస్కృతి సాంప్రదాయాలను తెలియచేసేలా కొనసాగింది. విశాఖపట్నం జిల్లా వారి జాలరి నృత్యం అద్భుతంగా ప్రదర్శించారు, . స్వాతి కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. డీఆర్డీఏ ఉద్యోగులు పంజాబ్ భల్లే..భల్లే నృత్యం ప్రదర్శించారు. సినీ గీతాల ఆలాపన, జానపద నృత్యం ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ కె మయూర్ అశోక్, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, పెద్ద సంఖ్యలో సందర్శకులు వీక్షించారు. సరస్ మేళా లో ఆదివారం ముగింపు సభ, ప్రదర్శనలు సరస్ మేళా లోని కళావేదికపై ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి ముగింపు సభ జరుగుతుంది. సాయంత్రం 6 గంటల నుంచి జమ్మూ వారిచే కాశ్మీరి డాన్స్, సాంప్రదాయ నృత్యాలు, కర్నూలు జిల్లా వారి చెక్క భజనా ప్రదర్శన, కూచిపూడి, జానపద నృత్యాలు ప్రదర్శిస్తారు.

## సరస్ మేళా ను సందర్శించిన ప్రజా ప్రతినిధులు



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** నల్లపాడు రోడ్డులో రెడ్డి కళాశాల సమీపంలో జరుగుతున్న సరస్ మేళా అఖిలభారత డ్వాక్రా బజార్ ను చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహ్మద్ నసీర్ అహ్మద్, నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర సందర్శించారు. ప్రాంగణంలో స్టాల్స్ వద్ద, ఫుడ్ కోర్ట్ పరిశీలించారు. స్వయం సహాయ సంఘాల సభ్యులు తయారుచేసే ఉత్పత్తులను పరిశీలించి పలు వస్తువులను కొనుగోలు చేశారు. వివిధ రాష్ట్రాల వంటకాలను రుచి చూసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు సమగ్ర వేదికగా సరస్ మేళా అఖిలభారత డ్వాక్రా బజార్ ఉందని తెలిపారు. ఢిల్లీ స్థాయిలో జరిగే జాతీయస్థాయి డ్వాక్రా బజార్ ను గుంటూరు లో ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. మేళాలో దేశవ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకంతో పాటు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక సాధికారిత సాధించాలన్న మహిళలకు ప్రేరణ కలిగించేలా ఉందన్నారు. సరస్ మేళాను ఇక్కడ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడుకి కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ కు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. స్టాల్స్ నిర్వాహకులకు, సందర్శకులకు ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, ఎపిడి కిరణ్ కుమార్, డిపిఎం అశోక్ కుమార్, ఏపీఎం సురేష్, కార్పొరేటర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ లో తనిఖీలు చేసిన కలెక్టర్



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శనివారం తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న మాతృ, శిశు ఆరోగ్య కేంద్రం, ఇతర వార్డులలో పర్యటించారు. మాతృ, శిశు ఆరోగ్య కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అప్రోచ్ రహదారి పనులు, ఇంకా మిగిలి ఉన్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రికి విచ్చేసేవారికి మంచి వైద్య సేవలు అందాలని స్పష్టం చేశారు. జీజీహెచ్ కు మంచి ఖ్యాతి ఉందని, దానిని నిలబెట్టాలని అన్నారు. మంచి వైద్యం అందించి ప్రజల హృదయాల్లో నిలవాలని పిలుపునిచ్చారు. ప్రసూతి వార్డులలో వేడి నీటిని అందుబాటులో ఉంచాలని చెప్పారు. వైద్యులతో పాటు ఆసుపత్రిలో పనిచేసే ప్రతి విభాగం సిబ్బంది అంకిత భావంతో సేవలు అందించాలని సూచించారు. ఎదుటివారి కష్టం మన కష్టంగా భావించినప్పుడు సేవా దృక్పథం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి రమణ, పరిపాలన అధికారి సుధారాణి, తహసిల్దార్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి వైద్యానికి అండ సీఎం సహాయ నిధి

## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**మాచర్ల మేజర్ న్యూస్ :** పేదరికంలో ఉండి వైద్యానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న వారి పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 31 మంది లబ్ధిదారులకు రూ. 24 లక్షల 78 వేలు విలువ చేసే నగదు చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేల కోట్ల రూపాయలు వైద్య రంగానికి ఖర్చు చేస్తోందని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద పీట వేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు హజ్ యాత్రికులకు ఓరియంటేషన్ శిక్షణ

## - గుంటూరు వెస్ట్ ఉలేమా వెల్ఫేర్ సొసైటీ వెల్లడి



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** హజ్ యాత్ర ఎలా చేయాలి.. అక్కడికి చేరుకున్నాక ఎలా మసలుకోవాలి.. తిరిగి స్వస్థలాలకు ఎలా చేరుకోవాలి.. అనే సందేహాలు చాలా మంది ముస్లిం సోదరులలో సహజంగానే కలుగుతుంటాయి. అలాంటి వారికి గుంటూరు వెస్ట్ ఉలేమా వెల్ఫేర్ సొసైటీ శుభవార్త చెప్పింది. హజ్ యాత్రపై వారికి పూర్తి అవగాహన కల్పించేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు శనివారం పట్టాభిపురంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ షాదీఖానా వెనుకవైపు ఉన్న కార్యాలయంలో గుంటూరు వెస్ట్ ఉలేమా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మౌలానా మహబూబ్ అహ్మద్ పఠాన్ మాట్లాడుతూ, ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేకంగా ఓరియంటేషన్, శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాలో ఆదివారం ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల నుంచి హజ్ యాత్రకు బయలుదేరే వారు ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై హజ్ యాత్ర నియమనిబంధనలు తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదనపల్లికి చెందిన హజరత్ మౌలానా ముఫ్తీ షాజహాన్ సాహెబ్ ఖాస్మీ, విజయవాడకు చెందిన మౌలానా ఉబేదుర్రహ్మాన్ సాహెబ్ పాల్గొని సందేహాలు నివృత్తి చేస్తారని తెలిపారు. మీడియా సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షులు హాఫీజ్ అబ్బాస్, ముఫ్తీ బషీర్ అహ్మద్, కార్యదర్శి, కార్పొరేటర్ షేక్ రోషన్, ట్రెజరర్ హాఫీజ్ ఇర్షాద్ అహ్మద్, హాఫీజ్ ఉస్మాన్ సిద్దిఖీ, హాఫీజ్ ఇషాక్ మహ్మద్, ఫరియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు బ్రాండ్ ఇమేజ్ పెంచేలా సరస్ మేళా విజయవంతం

- కేంద్రమంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా నిరంతర పర్యవేక్షణతో మేళాకు పటిష్ట ఏర్పాటు
- మేళా ను దాదాపు 13 లక్షల మంది వరకు సందర్శన
- ఆదివారంతో ముగియనున్న సరస్ మేళా
- స్టాల్స్ నిర్వాహకులు, సందర్శకులు మేళా ఏర్పాటుపై ప్రశంసలు
- జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖతోపాటు, మున్సిపల్, పోలీస్, వైద్యారోగ్య, అగ్నిమాపక, విద్యుత్తు శాఖల సమన్వయంతో కృషి

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా బ్రాండ్ ఇమేజ్ ని దేశ స్థాయిలో మరోసారి పెంచేలా జిల్లా యంత్రాంగం సరస్ మేళా అఖిలభారత డ్వాక్రా బజార్ ను విజయవంతంగా నిర్వహించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా నిరంతర పర్యవేక్షణతో మేళా ఏర్పాటు స్థలం గుర్తింపుతో పాటు, స్టాల్స్ ఏర్పాటు, నిర్వహణపై అమలు చేసిన ప్రణాళిక సత్ఫలితాలు ఇచ్చింది. రెడ్డి కళాశాల సమీపంలో 12 ఎకరాల్లో 320కి పైగా స్టాల్స్ తో ఫుడ్ కోర్ట్, ఎంమ్యూజ్మెంట్ పార్క్, కళా వేదిక, శిక్షణా కేంద్రం తో సరస్ మేళా ను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తుల, ప్రదర్శన అమ్మకం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల సహకారంతో సరస్ మేళా ను ఏర్పాటు చేశారు. దీనిలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న వివిధ రాష్ట్రాలకు చెందిన 65 స్టాల్స్, డిఆర్డిఏ, మెప్మా, నాబార్డ్ ఆర్థిక సహకారంతో వ్యాపారాలు నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాలకు చెందిన స్టాల్స్ 180 కి పైగా, మరికొన్ని ఇతర స్టాల్స్ ఉన్నాయి. వీటిలో హ్యాండీక్రాఫ్ట్స్ 74, హ్యాండ్లూమ్స్ 95, న్యాచురల్ ఫుడ్స్ 76, బ్యాంకర్స్ కు సంబంధించి 20, ఇతర స్టాల్స్ ఉన్నాయి. ప్రాంగణంలో 12 రాష్ట్రాలకు చెందిన 18 స్టాల్స్ లైవ్ కిచెన్ తో ఏర్పాటు చేశారు. ఎంమ్యూజ్మెంట్ పార్కులో ను పిల్లల కోసం బోటింగ్, రంగుల రాట్నం, వీఆర్ గేమ్స్ తదితర ఆట వస్తువులు ఏర్పాటు చేశారు.

## 13 లక్షల మంది సందర్శన

ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులతో, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ప్రసిద్ధ కళారూపాలను ప్రదర్శించారు. మేళా ను దాదాపు 13 లక్షలకు పైగా ప్రజలు సందర్శించారు. శెలవు రోజుల్లో, పండుగ రోజుల్లో లక్షకు పైగా ప్రజల రద్దీ ఉన్న జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లతో మేళా సజావుగా కొనసాగింది. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ప్రతిరోజు మేళాను సందర్శించి ప్రజల రద్దీకి అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశ నిర్దేశం చేశారు. జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు పై స్టాల్స్ నిర్వాహకులు, సందర్శకులు మేళా ఏర్పాటుపై ప్రశంసలు అందిస్తున్నారు. జనవరి 6 నుంచి జరుగుతున్న సరస్ మేళా జనవరి 18 ఆదివారం తో ముగియనున్నది.

## పలు శాఖల సమన్వయం

మేళా ను విజయవంతంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా నిరంతర పర్యవేక్షణతో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇతర శాఖ సమన్వయంతో అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. మేళాలో స్టాల్స్ నిర్వాహకులకు వసతి, భోజన సౌకర్యం, స్టాల్స్ లో కావలసిన మౌళిక సౌకర్యాలకు, స్వయం సహాయ సంఘాల సభ్యులకు శిక్షణ, ఇతర శాఖల అధికారులు సమన్వయం, సాంస్కృతి కార్యక్రమాల నిర్వహణ, సందర్శకులకు మార్గ నిర్దేశం తదితర కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లా గ్రామీణ అభివృద్ధి, మెప్మాకు సంబంధించి ఏపీడి తో పాటు జిల్లాలోని అందరూ డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, జిల్లా, మండల సమాఖ్య సభ్యులు విధులు నిర్వహించారు.

## నిరంతరంగా పారిశుద్ధ్య కార్యక్రమం

ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచటానికి నగరపాలక సంస్థ అధికారులు నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ సెక్రటరీల పర్యవేక్షణలో ప్రతి షిఫ్ట్ కి 50 మంది పారిశుధ్య కార్మికులు మూడు షిఫ్ట్ ల్లో విధులు నిర్వహించారు. ప్రతి స్టాలు వద్ద డస్ట్ బిన్ లు ఏర్పాటుతోపాటు ప్రాంగణ మొత్తాన్ని నిరంతరం శుభ్రపరుస్తూ విజిబుల్ క్లీన్ గా ఉంచారు. అదేవిధంగా ప్రాంగణంలో సందర్శకుల కోసం ప్రత్యేకంగా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

## పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు

మేళా వద్ద జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పర్యవేక్షణలో సౌత్ జోన్ డీఎస్పీ బానోదయ ఆధ్వర్యంలో నల్లపాడు సీఐ, ముగ్గురు ఎస్ఐలు, 40 మంది పోలీస్ సిబ్బందితో 24 గంటలు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సెలవు రోజుల్లో ముఖ్యంగా సాయంత్రం సమయంలో ప్రజల రద్దీ అధికంగా ఉన్న రహదారిపై ట్రాఫిక్ జాం లేకుండా, వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయడం, ప్రాంగణంలో క్రౌడ్ మేనేజ్మెంట్ నిర్వహణ సక్రమంగా చేపట్టారు అదేవిధంగా శాంతి భద్రతల సమస్యలు లేకుండా పూర్తి నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, రాత్రి వేళల్లో స్టాల్స్ వద్ద పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.



## అందుబాటులో వైద్య సిబ్బంది

జిల్లా వైద్యారోగ్య శాఖ వైద్య అధికారులు, ఎఎన్ఎం, అషాలతో ప్రాంగణంలో రెండు మంచాలతో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారు. స్టాల్స్ నిర్వహుకులతో పాటు, సందర్శకులకు వైద్య సలహాలతో పాటు, అవసరమైన మందులు ఉచితంగా అందించారు. ప్రత్యేకంగా అంబులెన్స్ ను అత్యవసర వైద్య సేవల కోసం అందుబాటులో ఉంచారు.

## సిద్దంగా అగ్నిమాపక శాఖా సిబ్బంది

రాష్ట్ర విపత్తుల నిర్వహణ, అగ్ని మాపక శాఖ జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో గుంటూరు 2 స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో లీడింగ్ ఫైర్ మెన్, డ్రైవర్ ఆపరేటర్, ఇద్దరు ఫైర్ మెన్లు, ఒక ఫైర్ ఇంజన్ తో 24 గంటలు మేళాలో ప్రత్యేకంగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేశారు.

## పలు శాఖల పరివేక్షణ

జిల్లా పౌరసరఫరాల అధికారి కోమలి పద్మ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్లు స్టాల్స్ నిర్వాహకులకు, విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రతిరోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనాలు సజావుగా అందించేలా పరివేక్షించారు. వీరితోపాటు విద్యుత్, జిల్లా పరిషత్, పరిశ్రమల శాఖ, వాణిజ్య శాఖ, బ్యాంకర్లు, మహిళా స్త్రీ సంక్షేమ శాఖ, రెవెన్యూ శాఖలు అధికారులు ఉద్యోగులు సిబ్బంది విధులు నిర్వహించారు.

